# మతి భ్రమించినదెవరికే?

కల్పవల్లి

"అన్నూ, ఆ పుస్తకమైతే గాని పడుకోవా?

"అలిసి పోయి గుండు ఆలిగేస్తాడు."

"ఏ గుండు?" అడిగింది అనుపమ, యింక చదవ నివ్వదని కుంటూ. లైటి వేలిని ఆమె వేపు తిప్పాడు.

"శ్రీహా... గుండు సీనియర్, గుండు జూనియర్... పుట్టకుండానే నామకరణం చేసేసారు గాని అబ్బాయే అవుతాడని మీకెలా తెలుసు?"

"నా సిక్స్త్ సెన్స్, అదే అంతరాత్మ చెప్పింది"

"అంతరాత్మ ఆ అబ్బాయికి నాన్నగారి పోలిక వచ్చి చక్కటి గుండుతో పుడతాడని కూడా చెప్పిందా?"

"నేనేమీ గుండుతో పుట్టలేదు. నీలాంటి వాళ్ల చేతుల్లో..."

"అబద్ధం.... నన్ను కలిసి నప్పటికే... ముందింకెవరితోనో పీకించు...."

"హే భగవంతుడా... ఏం కలియుగం సృష్టించేవు... పాతివ్రత్యం అటుంచి ఈ కాలం ఆడవాళ్ళు..." ఆమె నవ్వకుండా ఉండ లేక పోయింది. అంతవరకు నొక్కిపెట్టిన అతని నవ్వు కూడా మరి ఆగనంది.

"అయిందా మీ భగవంతుడితో ఫిర్యాదు."

"ధన్... ధన్... ధన్ ధన్..."

నవ్వుతున్న ప్రశాంత్, అనుపమ ఒక్కసారి నవ్వాపి. ఒకర్ని ఒకరు చూస్తుకొని "పక్కింట్లో" అని నిర్ణయించుకున్నారు.

"పక్కింట్లో మహాభారతం మొదలైంది. ఆ ధ్వనులే."

"అతనెందుకు కొట్టాలి? మీ ఆడవాళ్లున్నారే...

"ఆడవాళ్ళనంటే ఒప్పుకోను," అనుపమ గొంతు హెచ్చింది.

"మనింట్లో ప్లాసీ యుద్ధం మొదలవకుండా పడుకుందామా?"

ప్రశాంత్‌కి వెంటనే నిద్ర పట్టేసింది. పక్కింటి చప్పుళ్ళు వింటూ అనుపమ అటు, యిటు దొర్ల సాగింది. రావుగారు, భార్య తరుచు గట్టి గట్టిగా అరుచుకుంటూ, తిట్టుకొంటూంటారు. మర్నాడు మళ్లీ చేతిలో చెయ్యి వేసుకొని మూడు నెలల పిల్లాడిని తన దగ్గిర వదిలేసి మరీ సినిమా కెళ్లి పోతుంటారు. ఇవాళ్ల తగువు కొట్టుకోడం వరకు వచ్చిందా? అతని కావిడమీదనుమానం, ఆవిడ కతని మీద నమ్మకం లేదు... ఈ చప్పుళ్లు...తన కెందుకు వాళ్ల బాధ? ప్రశాంత్ లాగ తనకి కూడా నిద్ర పట్టేస్తే ఎందుకు రాదు? నిద్ర రాక ఆలోచనల కొలు కోడానికి మనస్సనే మైదానం దొరగ్గానే గతం కళ్ల ముందుకొచ్చింది.

సాయంత్రం యింటికి వచ్చిన తను అలవాటు ప్రకారం ఆ యింటివేపు ఒకసారి చూసి "అరుణ్ వాళ్ళు లేరుగా" అనుకుంటూ గేటు తోసింది. తలుపు కొట్టి మళ్లీ అటు చూసింది. ఎవరో అక్కు, ఇటు తిరుగుతున్నారు. కొత్త వాళ్లెవరికి దిగిపోయి నట్టుంది. వీళ్లకి కూడా అరుణ్ లాంటబ్బాయి ఉన్నాడో, లేడో... తనాలోచనకి నవ్వొచ్చింది. అరుణ్ ఉంటే ఈ పాటికి పరిగెత్తు కొచ్చేవాడు. ఈ గవర్నమెంటు ఉద్యోగాలు ట్రాన్స్‌ఫర్లు...నిన్న రాత్రి మొన్న దిగినట్టుంది. అప్పుడే వెళ్లి పోయారు వాళ్లొచ్చిన కొత్తల్లో ఒకరోజు.





తాన్‌తో పచార్లు చేస్తూ తను అశ్రద్ధ గానే అటు చూసింది. గేటు దగ్గిర నిలబడి ఒకాయన రకరకాల సంకోచాలు ఎదురు చూస్తున్నది. అమె కొంగు పట్టుకొన్న కొడుకు తనని చూస్తున్నాడు! తనకి పిల్లలంటే ప్రత్యేకాకర్షణ అప్పట్లో లేదుగాని ముద్దులు మూట గట్టే పసివాడు నవ్వుతూంటే పలకరించాలనెవరికుండదు? "ఏయ్ గుండూ నీ పేరేమిటి?"

"... పిండి ... తి"

అంటూ నవ్వటం మరచిపోయిన తను నవ్వుతూ వాళ్ల గుమ్మం దాకా వెళ్లింది. నా పేరుగుండు కాదు, అని వాడంటే "అరుణ్‌కి ఈ మధ్యే తిరుపతి మొక్కు చెల్లించాము," అ దివాళ్లమ్మ. ఆ విధంగా మొదలైన పరిచయం త్వరలోనే స్నేహంగా మారింది అరుణ్‌కైతే తన దగ్గిరెంత చేరికైందంటే. మమతలు పెంచుకోకూడదను కొంటూనే తను అమ్మ తలుపు తియ్యడంతో

ఈ లోకంలో పడింది పలికెళు ఆయింటిని మరొకసారి చూసింది.

ఆదివారం సాయంత్రం.. లాన్ లో కూర్చున్నారు ఉన్నట్టుండి నాన్నగారు పనుందంటూ వీధిలో కెళ్లారు అమ్మకూడా వంటింట్లో కెళ్లగానే తను నోట్సు వ్రాసు కురదామని పుస్తకాలు, కాగితాలు తెచ్చిపెట్టుకుంది గాని చదవాలనిపించలే. దూరంగా రెండు మోడు వారిన చెట్లు కనిపించాయి.. ఎంత అందంగా ఉన్నాయి? గబగబా కలం తీసింది...ఆ రెండు మోడు వారిన వృక్షాలు... ప్రకృతి మలచిన శిల్పాల్లాగ....భగవంతుడి సృష్టి ఒక ఆర్ట్ గేలరీ అయితే, అవి రెండు మాస్టర్ పీసెస్ లాగ.... కాదు ఆశలు, కోరికలులేని విరాగినులలాగ.... కలం ఆగిపోయింది. ఆ రెండు చెట్లు తనలాగ ఆశలు కోరికలు లేకుండా....అప్పుడే వీచిన గాలికి కాగితాలెగిరి పోయాయి. లేచి తియ్యాలను కుంటూంటే ఎవరో ఎత్తినట్లు చప్పుడయింది.

"ఏయ్ గుండూ, కాగితాలు ముట్టుకోకు," అంటూ తిరిగిన తను ఎదురుగా అపరిచిత వ్యక్తిని చూడగానే తెల్లబోయింది.

అతను కూడా నోట మాట రాక నిలబడ్డాడు. ఏదో ఆలోచిస్తున్న తను అరుణ్ వచ్చేడను కుంది. జుట్టు వచ్చిన తరువాతకూడా వాడి నేడిపించడానికి "గుండూ" అనటం .... అరె యితని తల మీద .... ఖాళీ మైదానంలో అక్కడక్కడ మొలచిన గడ్డిపరకల్లాగ వెంట్రుకలు... కంపేరిజన్ చాల బాగుంది గాని, అతన్ని వెక్కిరించడాని కందను కున్నాడేమొ.

"అయామ్ సారి, నేను అరుణ్ వచ్చేడను కున్నాను. నాన్నగారింట్లో లేరు. మీరు ..." నిలబడుతూ అంది.

"నేనా యింట్లో కొత్తగా దిగేను. మీతో పరిచయం ...."

"అరుణ్ వాళ్ళింట్లోకి మీరే వచ్చారన్న మాట".

అరుణ్ అనబడే "గుండు" కూడా ఆయింట్లోనే వుండేవాడన్నమాట", తల మీద చెయ్యివేసి తిరిగి అన్నాడు, "అందుకేనా మీరు వస్తూ, వెళ్తూ ఆ యింటి వేపు చూస్తూ గుండు కనిపించగానే డిస్పాయింట్ అవుతారు ?".

ఇంతెక్కడ తన మూడ్ పాడు చెయ్యడానికి తగులుకున్నాడు .... ఎక్కడ అర్థ గేలరీ ఎక్కడ ఈ ...

"ఎవరితో మాట్లాడుతున్నావు, అనూ?" అంటూ అమ్మ వచ్చింది.

"నమస్కారమండీ నన్ను ప్రకాష్ అంటారు" యూనివర్సిటీ సైకాలజీ డిపార్టు మెంటులో పని చేస్తున్నాన. ఆ కనిపిస్తున్న యింట్లో ....

"అరుణ్ వాళ్లు ఖాళీ చేసినింట్లో మీరే దిగేరా ?" అమ్మ సగం లోనే అందుకుంది. "అదేమిటి నిలబడే వున్నారు, కూర్చోమని చెప్పాలని కూడా మా అమ్మాయికి తెలియదు, అందులో ఆలోచనల్లో పడిందంటే.... మేమిలీ నింకా తెచ్చినట్టు లేదే ?" అమ్మ కూడా నిలబెట్టే మాట్లాడుతూంటే మెల్లిగా కుర్చీలు వాళ్ళ దగ్గరికి తోసి యింట్లో కెళ్దామని రెండడుగులు వేసింది.

"ఒక్కడినే వుంటున్నాను. ఫేమిలీ యింకా ...."

"అన్నీ సర్దుకొని తెచ్చుకోవచ్చు ... అమ్మా అనూ, లోపలి కెళుతున్నట్టున్నావు, పొయ్యి మీద పాలు పెట్టేను. పొంగు వస్తే కాఫీ నిశ్శుపడేయి", అని మళ్ళీ అతన్నడిగింది "ఇంతకీ పిల్లలెంత మందన్నారు ?".

"నాకింకా పెళ్ళి కాలేదండీ...."నసుగుతూ అన్నాడు.

ఈ ప్రబుద్ధుడికింకా పెళ్ళి కాలేదా! ఎందుకో వెనక్కి తిరిగి చూడాలనిపించింది. బాగుంటదని చక చకా వెళ్ళి పోయింది గాని అమ్మ గొంతుక వంటింటి దాక వినిపిస్తూనే ఉంది అతనింటి పేరు, ఊరు తెలుసు కొని దూరపు చుట్టరికం గబగబా కలిపింది....'ఎలిజబుల్ బాచలర్,' కదా....ఆ మధ్య చూసిన సినిమాలో లాగ....కాఫీ పట్టుకొచ్చే సరికి నాన్నగారు కూడా వచ్చేరు.

"మా అమ్మాయి, అనుపమ, ఎమ్.ఎ. చేస్తున్నాది. వీరు..."

"పంచయాలయాయి...," తను కొక్కరికే కనిపించేలాగ అమ్మ చేతితో రాసుకొని నవ్వుతూ అనేను," ఏ కాలేజీ లేటుగా వదులు తారేమిటండీ?"

"నేను ప్రైవేటుగా పరీక్షిస్తున్నాను. అందుకని లైబ్రరీకెళ్ళి పుస్తకాలు చూసుకొచ్చేసరికి లేటయి పోతుంది "

"ఏం చదువులో నాయనా.. నానికి వాళ్ళ నాన్నగారు తోడు...బి.ఏ. అయిపోయింది, పెళ్ళి చెయ్యమంటే నా కూతుర్ని లాంగరు చేస్తామంటూ "లా కాలేజీలో చేర్పించారు. ఈ ఊరు రావడంతో ఆ చదువు పూర్తి కాలేదు. ఇప్పుడిది పెళ్ళి చేసుకోను....ఎమ్. ఎ. అయ్యాక ఐ. ఎ. ఎస్ కి కడతాను..."

అమ్మ టేపు రికార్డరు విప్పించింటే మరి కట్టదు. నాన్నగారు కూడా తనకి పెళ్ళి చేసేద్దామని బుద్ధిపుట్టి వద్దన్నా వినకుండా సంబంధాలు చూస్తున్నారు. పెద్ద వాళ్ళిద్దరు సెటిలై పోయారు. తనుకూడా ఒకరి టిద్దితే....వాళ్ళ ఆత్రుత నర్థం చేసుకోగలదు గాని....ఉన్నట్టుండి ఒకటి రెండు సార్లు జరిగిన పెళ్ళి చూపులు జ్ఞాపకం వచ్చాయి. అప్పుడు కూడా యిలాగే ముళ్ళ మీద కూర్చున్నట్లని పించింది. తలొంచుకుందిగాని అతని చిలిపి కళ్ళు తనని పరికిస్తున్నాయని అనుమానంగా ఉంది. ఇదేమి పెళ్ళి చూపులు కాపు కదా, అలాగ చూసే హక్కితను కెవరిచ్చారు తను లేటుగా వచ్చే సంగతి ఆ ఇంటివేపు చూడటం కొంపదీసి అతన్ని చూసుకొన్నాననుకున్నాడా? ఇతనికేమి పని లేదా! ఇంకా ఎంత సేపు కూర్చుంటాడు?

○ ○ ○ ○

అనుపమ పక్కకి తిరిగి చూసింది. "ఇంకా ఎంతసేపు కూర్చుటాడు: అని విసుక్కున్న తన తనకి హృదయం లో స్థానం యిస్తుందని .... ఈ గుండు సీనియర్"కి అరుణ్ లాంటబ్బాయి .... హాయిగా నవ్వు

## కవితకి కార్టూన్ :




గగన సీమాన్ని గాలి
పొరలు పొరలుగ చీల్చుతుంది.
రెండూ అదృశ్యములే
దిక్కులు ఊహా జనితాలు
ఉక్కులు లేవు.

— వేగుంట మోహనప్రసాద్

కొని నిద్ర కుపక్రమించింది. పక్కింట్లో సందడి కా అణగ లేదు.

ఎవరో తలుపు కొడుతున్నారు. బలవంతాన కళ్ళు విప్పింది. బాగా పొద్దెక్కింది. ఆవలిస్తూ వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా పుల్లాడి నెత్తుకొని రావు బయట టాక్సీ వుంది .. వెనకసీట్లో మిసెస్ రావు పడుకోనుంది.

"వీడిని కొంచెం సేపుంచుకుంటారా ? మేము హాస్పిటలు కెళ్ళాలి", అంటూ పిల్లడినందించి, ఏమైంది అన్న అమె పశ్నకి జవాబు చెప్పకుండా టాక్సీ ఎక్కిపోయాడు.

"మళ్ళీ పిల్లడింట గద్దేనా ? వేళాపాళా లేదు", విసుక్కుటూ లేచెడు ప్రకాష్.

"హాస్పిటలు కెళ్ళారు మిసెస్ రావుకి వట్లో బాగున్నట్టు లేదు".

"రాతి తల్లి వార్లు తందనా నాడేరు .. ఇప్పుడీ అద్దినం మనకి ..".

"పాపం వీడిని ఎంటాగ ? పిల్లలు

దేవుడితో సమానం".

"పిల్లలు... పిల్లలు... అని సరిపడి పోతావు ఇది వరకంతా "అరుణ్" "అరుణ్" అంటూ బోరుకొట్టేది దానికి ఇప్పుడీ బేబీ సిట్టింగ్ ...."

"అవసరమొచ్చినప్పుడు కాకపోతే యిరుగు - పొరుగు ఎందుకండీ?"

"వేటగాడు మెత్తనైతే లేడి మూడు కాళ్ళ మీదే నడిచిందట."

"పోనిద్దురూ. వీడినొక్కసారి ఎత్తుకుంటే కాఫీ తెస్తాను."

"నాకు కూడా నా పనిష్మెంట్?" అంటూనే అందుకున్నాడు ఎర్రగా బొద్దుగా వున్నవాడినెత్తుకోగానే కోపం కరిగిపోయినట్లుంది... వాడిని ముద్దాడుతూ ఒక చిటిక ఆమె బుగ్గ మీద కూడా వేసి అన్నాడు", ఎంత పిల్లాడినే ఎత్తుకు మోయిస్తున్నావు, అసలు వాడొచ్చాక .."

"అందుకే ట్రైనింగ్" నవ్వుతూ వంటింట్లో కెళ్ళిపోయింది.

సాయంత్రం ప్రశాంత్ యింటికొచ్చే సరికి కూడా రావు రాలేదు. అసలే అనుపమ గాభరా పడుతూంటే పుండు మీద కారం జల్లుతూ ప్రశాంత్ చెప్పడం మొదలు పెట్టగానే ఆమెకి ఎటూ తోచలేదు. ఇంతలో రావు బావమరిది నలుగురైదుగురు మగవారితో పిల్లాడి తీసి కెళ్ళటానికి వచ్చారు.

"మిసెస్ రావుకేమైంది?"

"అతనెందుకు రాలేదు?"

అనుపమ, ప్రశాంత్‌ల ప్రశ్నలకి సమాధానం చాల తీవ్రంగా వచ్చింది "మా చెల్లెలు కేమైందా? ఆ త్రాష్టుడు కొట్టి కొట్టి ఆస్పత్రిలో పడేసాడు... వెన్నముక మీద దెబ్బ తగిలిందంటాడు డాక్టరు మేము కూడా వాడిని వదిలి పెట్టలేదు.. చితుగా కొట్టి వాడిని బెడ్ ఎక్కించాము దానికి తెలివి రాగానే డైవర్సుకి పెట్టిస్తాము."

పదిరోజుల్లో ఆస్పత్రి నుండి వచ్చిన రావు ఊళ్లో తలెత్తుకోలేక సెలవు పెట్టి వెళ్ళిపోయాడు. మిసెస్ రావు రెండు మూడు నెలలు హాస్పిటల్లో ఉంది. అక్కడుండగానే డైవర్సుకి పెట్టడంతో పాటు ఆమె మీద దెబ్బలు చేసుకున్నందుకు నష్టపరిహారంగా యాభై అరవై వేలు బాకా యివ్వాలని పెట్టింది. అతను ఫేమస్ లాయరుని పెట్టుకొని అన్నదమ్ముల సహాయంతో తన ఊరినుండే కేసు నడిపించ సాగాడు. కాని న్యాయం మాత్రం అతని వేపు మొగ్గే సూచనలు కనిపించటం లేదు ఈ వార్త చిలవలు పలవలుగా అల్లి లోకల్ పేపర్లు, పత్రికలు ప్రచురించడమే కాక రావుదే తప్పని ఉద్ఘోషించటంతో అతని ఉద్యోగానికి కూడా ముప్పు వాటిల్లే స్థితి ఏర్పడింది.

ఒకరోజు చీకటి, చీకటి వేళ రావు వచ్చేడు సెలవైపోయిందట కేసు సంగతి అడుగుతే ఏమనుకుంటాడో అని ప్రశాంత్ సంశయిస్తూంటే అతనే ఆ విషయం ఎత్తేడు.

"నాకు స్వాతంత్ర్యం దొరికింది ప్రశాంత్ గారూ,"

"అహ.." ప్రశాంత్ కేమనాలో తెలియలేదు.

"నేను లక్ష్మి వేరైపోయాము.

"అరవై వేలిచ్చారా? ఆశ్చర్యంగా అడిగేడు.

"అరవై వేలా. .అహహ .. నేనంత తెలివి తక్కువవాడిననుకున్నారా? మా లాయరు మంచి ప్లాన్ చెప్పేడు. వాళ్ళు కేసు విత్‌డ్రా చేసుకోవడమే కాక తప్పు ఆమెది కూడా ఉండటం వలన "లీగల్ సెపరేషన్ విత్అవుట్ కండిషన్" యిప్పించవలసిందని కాంప్రొమైజు కొచ్చారు కోర్టులో...కోర్టు వాళ్ళకేమి. వెంటనే యిచ్చేసారు." తాపీగా చెప్పేడు కాఫీకప్పందుకుంటూ

"కాంప్రొమైజు కెలాగొచ్చారు?" అనుపమ అడిగింది.

"రాకేం చేస్తారు? తగవైన రోజు లక్ష్మి మతిస్థిమితంగా లేదని, నన్ను రక్షించుకునే ప్రయత్నంలో దెబ్బ తగలవలసి వచ్చిందని మా లాయరు ప్రూవ్ చేస్తానన్నాడు. అసలు వాళ్ళ వంశంలోనే "పిచ్చి" వుందని, ఆమెకి కూడా ట్రీట్‌మెంట్ చేయించారని డాక్టరు సర్టిఫికెట్ తెస్తే ఆమె గర్వపడుతున్న ఉద్యోగం ఊడిపోతుందని బెదిరించగానే... దెబ్బకు దెయ్యం దడిసింది. పిల్లాడిని కూడా కావాలంటే నేనుంచుకోవచ్చునన్నారు ... పెద్దయ్యాక తీసికోవచ్చని తల్లి దగ్గిరే వుంచాను. పెళ్ళైన కొత్తల్లో లక్ష్మి అక్కకి హిస్టీరియా వస్తే ట్రీట్‌మెంట్ చేయించారని, తనని కూడా ... ఈ విషయం లాయరుకి చెప్పగానే... పాపం లక్ష్మి మతిస్థిమితం వున్నప్పుడు చాల మంచిగా వుండేది. జీవితమంతా ఎలా గడుపుతుందో ... ఉద్యోగం వున్నా .. మీకు చెప్పేనా, లక్ష్మికి వాళ్ళ ఊరి కాలేజీలో లెక్చరరుగా టెంపరరీ అపాయింట్‌మెంట్ దొరికింది... పర్మనెంటు పోతుందనుకోండి కానీ... ఈ దేశంలో మొగుడు వదిలి పెట్టిన ఆడది... కామా, ఫుల్‌స్టాపులు లేకుండా చెప్పుకుపోతున్న అతన్ని చూస్తుంటే ఆ పిచ్చేదో అతనికే ఎక్కినట్లుంది.

"వదిలేసిన తరువాత పెళ్ళాం ఏమవుతేనేమి? అంత ప్రేమ ఒలికి పోతూంటే ఏలుకోలేక పోయావా?" అనడుగుదామనుకొని, ఈ మతిచలించిన వాడితో తనకెందుకని ఊరుకున్నాడు ప్రశాంత్. మరి కొంత సేపు వాగి రావు వెళ్తానంటూ లేచాడు. అతన్ని గుమ్మం దాకా సాగనంపి ప్రశాంతన్నాడు, "అప్రాచ్యుడు .. డబ్బు కోసం ఎంత నీచానికి కొడిగట్టేడు? ఆమెకి పిచ్చి అంటగడతాడా? ఆమె సంతకమెందుకు పెట్టింది? వాడితో కాపరం ఎలాగా సాగదు, అనవసరంగా ఉద్యోగం పోగొట్టుకుంటే ... ఈ రోజుల్లో డాక్టరు సర్టిఫికెట్ సంపాదించడం వీళ్ళకి కష్టమవదనుకొని వుంటుంది".

కోపం వెళ్ళగక్కక తీరుబాటుగా అనుపమ వేపు చూసాడు. రావు మాటలు తనకే షాకింగ్ ఉంటే...ఆమె మొహం వెల్లవేసిన తెల్లగోడలాగుంది. నెలలు నిండుతూంటే కొత్త కళతో ప్రకాశిస్తున్న ఆమె ఒక్కసారి కళావిహీనంగా కనిపించినా, డిన్నరప్పుడు సీరియస్‌గా ఉన్నా గదిలో కొచ్చేక కూడా మాట్లాడకుండా మంచమెక్కినా మర్నాటి లెక్చరరు

## కవితకి కార్టూన్ :




"శూన్యలోకముదాటి శుష్కదేహము దాటి
యన్యోన్య నిబిడ నిత్యాశ్లేష కాంక్షతో
ఇదె వచ్చుచున్నాను ప్రియురాలా!"

— దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

ప్రిపేరు చేసుకోవాలన్న తొందరలో పట్టించుకోలేదు.

"మీరింత డ్రామా చెయ్యరు కదండీ!" ఆమె ఉన్నట్టుండి అనగానే అర్థం కాక చూసాడు.

"మీకు వేరవుదా మనిపించినప్పుడు నాకు ముందుగా చెప్పండి. నేను రాసిచ్చేస్తాను... పెళ్ళికి ముందే మెంటల్లీ అప్‌సెట్" అని...

ఏమంటున్నావు, అనూ?"

"మీకు ఎప్పుడు డైవోర్సు కావాలంటే అప్పుడు నా "కన్‌సెంట్" తీసికోవచ్చంటున్నాను. కోర్టుకెళ్ళక్కరలేకుండా...వకీలుఖర్చు లేకుండా...," ఆమె గొంతుక బొంగురుపోయింది.

"అనూ, నీకేమైంది? నేను డైవర్సు కోరటమేమిటి? సరదాకంటున్నావో, లేక నేనుతప్పు వింటున్నానో"

"కాని ఒక్క రిక్వెస్టు...బాబుని మాత్రం నాకివ్వండి...అదీ మీ కిష్టమైతే...మీకు పిల్లలు మళ్ళీ పెళ్ళి చేసుకుంటే..."

"అనూ, తెలివుండే అంటున్నావా? నువ్వా



ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య

# ప్రజా సేవలో...

- నిజమైన ప్రజల ప్రభుత్వం
- స్వచ్ఛమైన సమర్థవంతమైన పరిపాలన
- ఏ స్థాయిలోనూ అవినీతికి ఆస్కారం ఉండదు
- రైతులకు, పారిశ్రామిక కార్మికులకు న్యాయం
- బలహీన వర్గాల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత

ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య నాయకత్వంలో ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఫలవంతమైన, సత్వర ఫలితాలు యిచ్చే, పనిచేసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి బహుముఖ కృషిని ప్రారంభించింది.

## అవినీతిపై పోరాటం

ఉన్నత పదవులలో ఉన్న ప్రజానాయకులపై వచ్చే ఆరోపణలను విచారించడానికి లోక్ ఆయుక్త, ఉపలోకాయుక్తలను ఏర్పాటుచేస్తారు. ఇందుకోసం వచ్చే రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఒక శాసనాన్ని ప్రవేశపెడతారు. అవినీతిని కనుగొనడానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తారు.

## ఉజ్జ్వల భవిష్యత్తులోకి

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని, సంజయ్‌గాంధీ ఐదు సూత్రాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అర్థవంతంగా పని జరపడానికి వీలుగా ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తారు.

## బలహీన వర్గాలకు చేయూత

ఒక సంవత్సరానికి పైగా ప్రభుత్వ భూములలో ఉన్న గుడిసె వాసులను తొలగించరు. ఈ భూములు ప్రభుత్వ ఉపయోగానికి అవసరమైన పక్షంలో ప్రత్యామ్నాయ వసతి కల్పిస్తారు. ప్రతి కార్మికుడు ఉద్యోగ విరమణ చేయగానే ఒక స్వంత యిల్లు పొందే విధంగా తోడ్పడడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

## ఆపదలో వున్నవారికి సహాయం

కరువు నివారణ సహాయక చర్యల నిమిత్తం రు. 7.6 కోట్ల మొత్తాన్ని మంజూరు చేశారు. శ్రీకాకుళ జిల్లాలో వరద బాధిత ప్రజలకు సహాయం అందజేయడానికి వీలుగా రు 16 కోట్లు కేంద్ర సహాయాన్ని కోరారు

## ధరల అదుపు

ధరల పరిస్థితిని సునిశితంగా పరిశీలిస్తూ పరిస్థితిని వినియోగించుకుని వ్యాపారస్తులుగానీ, హోటళ్ల వారుగానీ పేద ప్రజలను, మధ్యతరగతి ప్రజలను దోపిడీ చేయకుండా చర్యలు తీసుకుంటారు.

ఆంధ్రప్రదేశ్ మహత్తర విజయాల సాధనకు కొత్త శకంలో అడుగు పెడుతోంది. ప్రజలు ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం యిస్తారు. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తువైపు ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేస్తూ రజతోత్సవ సంవత్సరంలో అడుగిడుతోంది.

సమాచార, పౌరసంబంధశాఖ డైరెక్టరుచే ప్రకటితము

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

నేను వేరవ్వటమేమిటి? నేనింకో పెళ్ళి చేసుకోడమేమిటి? నువ్వు పర్మనెంటుగా యిక్కడ చోటు చేసుకొనుంటే..." అంటూ ఆమెని హృదయానికి కద్దుకున్నాడు.

"అది కాదండీ...," తల అతని గుండెల గుండెల మీద వాల్చి ఏదేదో అంది. ఓదార్చిన కొద్దీ ఆమె దుఃఖం ఎక్కువవుతూంటే అతనికేం చెయ్యాలో పాలు పోలేదు. ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లి, అలాగే కళ్ళు మూసింది. అతనే మాత్రం కదిలినా చంటి పిల్లలాగ కరుచుకుపోయి, "నన్ను దూరం చెయ్యకండి." అనో, "బాబుని నాకువదిలేస్తారుకదూ." అనో అంటున్నది. డాక్టరు దగ్గిర కెళ్ళాలేమో ..పసిపాటు లేకుండా ఈ రావొకడు...తనమీదామెకి ఆ మాత్రం నమ్మకంలేక లేదా?

○ ○ ○ ○

"అనూ, నా మీదింకా నమ్మకం లేదా?"

ప్రశాంత్ ఆమె ముంగురులు సవరిస్తూ అన్నాడు గాని ఆమె వినే స్థితిలో లేదు. అతని గుండెల మీద తలపెట్టుకొని సగం నిద్రలో వుంది. ఏ మాత్రం కదిలినా.... ఆ రావు గాడు వచ్చి వెళ్ళినాటి నుండి యిదే వరుస. హఠాత్తుగా ఆమెకి "షాక్" రావడానికి కారణం తెలుసుకున్న డాక్టరు శర్మ, మిసెస్ శర్మ ఒక్కటే అన్నారు. "ఇప్పట్లో ఆమెకి స్ట్రాంగ్ మెడిసన్స్ యివ్వడానికి వీల్లేదు, ఫోర్స్‌డ్ డెలివరీ చేస్తే కూడా బిడ్డకు హాని కలుగ వచ్చును. దాని నామె అసలు తట్టుకోలేక పోవచ్చును. మరొక పదిహేను, యిరవై రోజులైతే...."

"ఇరవై రోజులా ... మూడు రోజులే యుగాల్లాగ".

"తప్పదు ప్రశాంత్... అప్పుడు కూడా బిడ్డ బతికే ఛాన్స్ ..."

ఆమెని, వాళ్ళ వాళ్ళింటికి పంపిద్దామనుకున్నాడు గాని తను దగ్గరగా వుండటం చాల ముఖ్యమని డాక్టరు శర్మ మరీమరీ చెప్పడంతో అత్తగారిని తీసుకొచ్చాడు తనెంత ప్రయత్నించినా ఆదోరణి ఎక్కువవుతున్నగాదేని.... శర్మన్నట్టు యిది తన ఓర్పుకి పరీక్షలా— గుంది... "ప్రశాంత్ నువ్వెంత ప్రశాంత మూర్తివో నిరూపించాలి". అతని మాటలు రింగుమన్నాయి ... పదిహేను రోజులైంది కంటి మీద కునుకొచ్చి... ఇంకా ఎన్నాళ్ళో? రేపు శర్మని కలిసి బిడ్డకైనా ఫరవాలేదు, తల్లి బతుకుతుందంటే తనకు కావలసింది అనుపమ గాని ... ఆమె నుదుటి మీద పెదవులతో స్పృశించి, మొదటి సారి ఆమెని చూడటం గుర్తుకు రావడంతో గత లోకి జారుకొన్నాడు.

○ ○ ○

ఆ యిట్లో దిగిన రోజు, సామానంతా సర్దుకొని సాయంత్రం తీరికగా వీధి వాకిట్లో తిరుగుతూంటే ఎదుటి వరసలో నాలుగిళ్ళవతల గేటు దగ్గిరమ్మాయి తననే చూస్తున్నదనిపించింది భ్రమేమో అనుకుంటే వెనక్కి తిరిగి చూసి నవ్వుకుంటూ వెళ్ళి పోయింది. మూడు పక్షలైనా నిండకుండా దాటి పోతున్న తన వెంట్రుకలను చూసి నవ్విందనుకొని పట్టించుకో దలచుకోలేదు. కాని వారమంతా యిలాగే జరుగుతుంటే సంగతేమిటో తేల్చుకుందామని ఆదివారం వాళ్ళింటికెళ్ళేడు. తనని పోల్చుకోనేలేదు. అసలు చూసినట్లే గుర్తు లేదండి. మాటల్లో ఆమె "అరుణ్" అనే అబ్బాయికోసం చూస్తుందని, తనకోసం కాదని తెలిసింది. ఒక మగవాడికంతకంటే ఇన్సల్టింకేముంటుంది? అయితే ఆ అరుణ్ అందమైన ఆరడుగుల అబ్బాయికాదని, అయిదేళ్ళ అల్లరి వాడని తెలుసుకున్నాక సర్దుకున్నాడు.

ఆమె మొదటిరోజే తననాకట్టుకుంది. స్నేహమయాక ఆకర్షణ ఆరాధనలోకి మారడానికెక్కువ టైము పట్టలేదు. ఆమెతో మాట్లాడుతూంటే గంటలు క్షణాల్లాగ గడిచిపోయేవి ఆమెని పొందేవాడదృష్టవంతుడవుతాడనిపించేది. ఆ అదృష్టవంతుడు తనే ఎందుకు కాకూడదు? తనకామెకి తగిన సామాన్యార్హతలు—యూనివర్సిటీలో మంచి ఉద్యోగం, బోలెడన్ని ఆశయాలు, కొంచెం ఆస్తి, బట్టతల మినహాయిస్తే చూడదగ్గ రూపు.. కాని ఆమెతో ఈ విషయం కదపడమెలా? సంగీతమైనా,



సాహిత్యమైనా, పెయింటింగైనా, పామిస్ట్రీ అయినా గంటల కొద్దీ చర్చిస్తుంది కాని ప్రేమ, పెళ్ళి టాపిక్ వస్తే మాత్రం నేర్పుగా తప్పించేస్తుంది. ఈ విముఖతకి కారణం వెతుకుతూంటే...

ఆ రోజు..ఇంట్లో ఎక్కడా సందడి లేకపోతే తిన్నగా పెరట్లో కెళ్ళాడు. అనుపమ తోటలో కూర్చొని ఏదో రాసుకుంటున్నది. తనకోసమే అన్నట్టు వేసి ఉంచిన కుర్చీ లాక్కొని కూర్చున్నాడు. ఈ మధ్య తరచు రావడంతో తను ఆ యింటి మనిషిలాగై పోయాడు. అందుకే తనకోసం కెటిల్‌లో టీ రెడీగా ఉంది....ఆమె కూడా తాగినట్లు లేదు. అమ్మ, నాన్నగారు మార్కెట్ కెళ్ళారుట. టీ రెండు కప్పుల్లో పోసి, ఒకటామె కందించి, ఒకటి తీసుకుని టేబిలు మీదున్న వీక్లీ పేజీలు తిప్పసాగాడు. ఆమెందుకో అన్యమనస్కంగా ఉందనిపించింది టీ కప్పు ఖాళీ చేసేసి తన రాతలో నిమగ్నమైపోయింది. తనదృష్టి చేతిలోని మేగజైను నుండి ఆమెవేపు మళ్ళింది.

అస్తమిస్తున్న సూర్యుడి కాంతిలో అందంగా కనిపిస్తున్నది. దబ్బపండురంగు చీర, అదే రంగు జాకెట్టు, తలంటు కొని, జడవదులుగా వేసుకుందేమో, నుదుటి మీద నాట్యం చేస్తున్న నల్లని కురులు, గుండ్రంగా తీర్చిదిద్దిన ఎర్రని బొట్టు.. తన కంటికామె అందమైన ప్రకృతి వొడిలో తలదాచుకున్న ప్రకృతి కన్యలాగుంది. కొంచెం రంగు తక్కువైనా. మిలమిల మెరిసే కళ్ళు, పెదవులపై చిరవాసం చేసుకొన్న చిరుదరహాసం...తన అవలోకనాగి పోయింది. ఆ అందమైన చిరునవ్వు అతికించినట్లు ఆర్టిఫిషియల్‌గా...మనస్సులో ప్రవహిస్తున్న భావోద్రేకాన్ని పెదవులు దాటనివ్వని చెలియలి కట్టలాగ..ఆమె తలెత్తింది.

"సీరియస్‌గా వ్రాస్తున్నారు, క్లాసు నోట్సా, కవిత్వమా?" నిశ్శబ్దాన్ని చీలుస్తూ అడిగేడు.

"ఏదనుకుంటే అదే", కాగితాలందించింది

ఇంగ్లీషులో నోట్సు, కింద, మీద మార్జిన్‌లో తెలుగులో ఏమిటేమిటో వుంది. ఆమె కాగితాల మీద తరచు యిలాంటివి కనిపిస్తూ వుంటాయి. "దేనికేనా పంపిచకూడదా" అంటే నవ్వి, "ఊసుపోక వ్రాసినవండీ" అంటుంది.

"దూరంగా రెండు మోడువారిన వృక్షాలు, ప్రకృతి మలచిన శిల్పాల్లాగ ... చెట్లు మోడువారినవే ఎందుకవాలి? మిమ్మలొక విషయం అడగాలనుకుంటున్నాను, మీరేమి అనుకోకపోతే".


ఆమె ప్రశ్నార్థకంగా చూసింది.

"మీరెప్పుడూ విషాద భరితమైన కవిత్వం లేక ప్రకృతి వర్ణన ... అదీ పెసిమిస్టిక్‌గానే .. ఎందుకు వ్రాస్తారు?"

"నేను 'బోర్న్ పెసిమిస్ట్‌ని' ..." వెంటనే వచ్చిన జవాబుని ఆపేసి తన వేపు చూసి తను వినలేదని తృప్తిపడి మాట మార్చింది. "కవిత్వం విషాదంతో కూడినప్పుడే సహజంగా, అందంగా వస్తుందని పెద్ద పెద్ద కవులన్నారు ... వాళ్ళ అడుగు జాడల్లో..."

"ప్రసిద్ధ కవుల అడుగు జాడల్లో నడవడానికి జీవితమంతా వుంది. ఇప్పటి నుండే యీ ఉదాసీనత ... మీ జీవితం కానట్లు ... మీ శరీరం కానట్లు ... ప్రపంచంతో మీకు

**కవితకి కార్టూన్ :**




న-న-న-నత్తి మాటలు కూడా
మ-మ-మ-మన కవిత్వంలో ఉండొచ్చు!!

— శ్రీశ్రీ

సంబంధంలేనట్లు . . ఈ వైరాగ్యం . . ".

"నాకు వైరాగ్యమేమిటి? చుట్టూ వున్న వాళ్ళని ద్వేషించుకోవడం పోవడమేమిటి?" విరగబడి నవ్వుతూ అంది. కాని ఆమె నవ్వు మాత్రం అసహజంగా వినిపించింది.

"మరైతే వివాహమంటే విముఖతెందుకు చూపిస్తారు?".

"అలాగని ఎవరు చెప్పారు?" మొహంలో మారిన రంగులు కనిపించకుండా ప్రయత్నించింది.

"ఒకరు చెప్పాలేమిటి? పరిచయమైనప్పటి నుండి చూస్తున్నాను, అన్ని విషయాలు అరమరికలంగా చర్చించే మీరు పెళ్ళి మాటెత్తగానే ....".

"ప్రశాంత్, నా స్వవిషయాలలో ఎందుకు జోక్యం కలుగజేసుకుంటున్నారు?" ఆమె గొంతుక తీవ్రంగా వచ్చింది.

"ఎందుకంటే ... , అతను తడబడ్డాడు. మొహం మీద, తల మీద పట్టిన చెమటను రుమాలుతో ఒత్తుకుంటూ మెల్లిగా అన్నాడు, "నేను నీ వ్యక్తిత్వానికి ఆకర్షించబడ్డాను... నిన్ను నేను ... అనూ ... నిన్ను నేను ... ప్రేమిస్తున్నాను, అనూ".

నత్తి నత్తిగా వచ్చిన తనమాటలు, ఏకవచన సంబోధన తనకే అదోలాగనిపించింది .. ఆమె ముందు చూపిన కోపం కాదుగదా కనీసం ఆశ్చర్యమైనా కనబరచలేదు. ఆమెలో ఎప్పటికీ చలనం లేక పోయేసరికి ధైర్యం చేసి అన్నాడు, "నేనంటే నువ్వుకూడా ఒక అభిప్రాయ మేర్పరచుకునుంటావు. నేను తగినవాడిననిపిస్తే పెద్దలతో చెప్పి...."

"నాకు పెళ్ళి చేసుకునే ఉద్దేశం లేదు. జీవితమంతా స్వేచ్ఛగా గడిపేయాలనుంది. మనిషికి పెళ్ళొక్కటే ముఖ్యం కాదు...అసలు నాకే బంధంలో చిక్కుకోడం యిష్టంలేదు." ఆమె మాటలు ఇన్‌కొహెరెంట్‌గా వచ్చాయి గాని చాలా దృఢంగా ఉన్నాయి. ఈ అనుకోని జవాబు వచ్చినందుకి సమాధానం కోసం తడుముకోవలసి వచ్చింది.

"మనిషికి పెళ్ళొక్కటే ముఖ్యం కాకపోయినా అది కూడా ముఖ్యమే. వివాహం ఒక పవిత్ర బంధం. అదిటు ఆడవారి స్వాతంత్ర్యానికి అడ్డుకాదు, అటు మగవారి స్వేచ్ఛకి ప్రతిబంధం కాదు. నేను కాకపోతే మరొకరు .. మీకు నచ్చిన వ్యక్తిని..."మనస్సులోని అనుమానం మాటల్లో వ్యక్తమైపోయింది. ఆమె స్నేహాన్ని తను తప్పుగా అర్థంచేసుకున్నాడా? తను తొందరపడ్డాడా? తనామెకి నచ్చుతాడనెందుకనుకున్నాడు? తన... అలవాటు ప్రకారం తల మీదికి చెయ్యి వెళ్ళి మనస్సు మలినమైంది.

"మీరు చెప్పినవన్నీ నిజమేనని నేను ఒప్పుకుంటాను, కాని.. నాకు వివాహం యిష్టంలేదన్నాను గాని.. మీరునచ్చలేదని..."

"ప్రాముఖ్యత తెలుసంటూ వివాహం వద్దంటున్నారంటే .... ప్రేమలో ఓడిపోయారా? విరహగీతాలు వ్రాసే మీరు నేను అనుమానించినట్లు భగ్న ప్రేమికులా? లేకపోతే తీరికూర్చుని అందమైన ఆడపిల ...జీవితంలో ఎంతో మంది కలుస్తారు, ఎన్నోరకాల పరిస్థితులెదురవుతాయి...కొన్ని సంఘటనలతో విరక్తి పుట్టవచ్చును. అలాగని గతాన్ని తలుచుకుంటూ బాధపడుతూ భవిష్యత్తుని పాడు చేసుకుంటారా?" ఒకమాదిరి తెక్చరిచ్చి ఆమెను చూసాడు.

"మీతో నేనూ ఏకీభవిస్తానండి...గతాన్ని తలుచుకుంటూ బాధ పడటం వ్యర్థమని...కాని .. భగ్నమవడానికి నేనిప్పటికి వరకు ఎవరినీ ప్రేమించ లేదండి. "నవ్వుతూ తేలికగా అన్న తరవాత కొంతసేపు మౌనంగా ఉండి, తాపీగా మళ్ళీ అంది." మీ సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులు యింతే. పిడుక్కీ బియ్యానికీ ఒకటే...ప్రతీహ్యూమన్ ఏక్టివిటీని.. డాక్టరూ అంతే... నా నెర్వస్ బ్రేక్‌డౌన్‌కి కారణం... అమ్మా వాళ్ళకి కూడా చెప్పినట్టున్నాడు.... "నీ మనసులో ఎవరైనా ఉంటే చెప్పు తల్లీ," అని అడుగుతూంటారు."

"నెర్వస్ బ్రేక్‌డౌనే..కాదు.కాదు.ఎక్జాక్ట్‌గా చెప్పాలంటే మెంటల్ అప్‌సెట్....ఈ ఊరు రావడానికి ముందు...అందుకే చదువు డిస్కంటినూ చెయ్యవలసి వచ్చింది. లేకపోతే నాన్నగారు రెండేళ్ళు ఎక్స్‌టెన్షన్ తీసుకొని అక్కడే..ఆయనకి నేను లాయరు కావాలని ఎంత కోరికుండేదంటే...మగ పిల్లలు లేని లోటు నేను తీర్చాలనేవారు. కాని... మెంటల్ డిప్రెషన్ తగ్గటం కోసం నాకీ ఊర్లో సైకియాట్రిక్ ట్రీట్‌మెంటు కూడా చేయించారు. నా ఉదాసీనతకి కారణం..."

డాక్టరు వివాహం చేసుకో వద్దన్నాడా?

"లేదు ..వివాహం జరుగుతే నాలో పూర్వపు చలాకీతనం రావచ్చునన్న అభిప్రాయం కూడా వ్యక్తం చేసేడు. కాని నాకే యిష్టంలేదు. తరువాతేమైనా జరిగితే తట్టుకోలేనేమో.. అవివాహిత్వమే మేలని ఈ విషయమంతా చెప్పి చేసుకుంటానంటే మా వాళ్ళే కాక డాక్టరు కూడా...అనవసరంగా మరొక వ్యక్తిని బాధించడం నాకిష్టంలేదు. ఇప్పుడు నాకేమిటీ తక్కువ. మళ్ళీ చదవటానికికూడా ప్రయత్నిస్తున్నాను. ఈ చదువుతో జీవనోపాధి దొరక్కపోదు "కొంచెమాగి వినీవినిపించకుండా అంది. "నా చుట్టూ ఏర్పరచుకున్న పరిధిని చీల్చుకుంటూ ముందు అరుణ్ చేరికయ్యాడు. ఇప్పుడు వద్దన్నా మీరు దగ్గిర."


"దగిరయాను. నన్ను వద్దనడానికి దొక్కటే అభ్యంతరమా లేక....,"తల మీదికి చెయ్యి పోనిచ్చాడు.

తన ఉద్దేశం గ్రహించి ఆమె మెల్లిగా అంది. "మీరు ఆలోచించకుండా నిర్ణయం తీసుకుంటున్నారు."

తను ఆమె దగ్గిరగా వెళ్ళి భుజాల మీద చేతులు వేసి కళ్ళలోకి చూస్తూ అన్నాడు. "ఆలోచించడానికేముంది? ఇంత నిర్మలమైన మనస్సున్న ఈ అను...పమను నా దాన్ని చేసుకోడానికి...మరొక వ్యక్తిని బాధ పెట్టకూడదనుకొని తన స్వార్థాన్ని చూసుకోని వాళ్ళీ ప్రపంచంలో ఎంతమందుంటారు?"

అప్పుడే వీచిన గాలికి ఎగిరిపోయిన కాగితాలని పట్టుకునే నెపంతో తన చేతులు విడిపించుకుంటూ ఆమె లేచింది. మరి నిగ్రహించుకోలేని తను బాహువుల్లో బంధించి

కవితకి కార్టూన్ :



నువ్వు ఉత్తర ధ్రువంలో విరిసిన అరోరా బొరియాలిస్‌వి!
నేను దక్షిణ ధ్రువ తీరాన నిలిచిన పెలికన్ పక్షిని !!


— తిలక్

---

అన్నాడు. "ఇది నీ స్వేచ్ఛకి బంధం కాదు సుమా". తన కౌగిలిలో కిమిడిపోయిన ఆమె, "నా మీద జాలిపడి ...", అంటూంటే పెదవులతో మూసేశాడు.

ఆ మాఘ మాసంలోనే మూడు ముళ్ళూ వేసి, యూనివర్శిటీకి దగ్గరలో దొరికిన యీ ఇంటికి తీసికొచ్చాడు. అయితే పెళ్ళికి ముందే ఆమెని ట్రీట్ చేసిన డాక్టరుని కలిశాడని, తరువాత తన ప్రాణ స్నేహితులు, డాక్టర్లు అయిన శర్మని, అతని భార్యని కనిసల్టు చేశాడని ఆమెకి చెప్పనవసరం రాలేదు. డాక్టర్ శర్మ గవర్నమెంటు హాస్పిటల్లో సైకియాట్రిస్టు ... గైనకాలజిస్టయిన మిసెస్ శర్మ పేరుతో నర్సింగ్ హోం నడుపుతున్నది. వాళ్ళిద్దరూ తన నిర్ణయాన్ని మెచ్చుకుంటూ ఏవేవో చెప్పారు. ప్రతి చిన్న జబ్బుని సైకలాజికల్ బేసిస్ మీద ట్రీట్ చేస్తున్న యీ రోజుల్లో కూడా మన వాళ్లు సైకో ఎనలటికల్ ట్రీట్‌మెంట్స్‌ని అర్థం చేసుకోలేక పోతున్నారని, పై దేశాల్లో దగ్గుకి, జలుబుకి ఫీజీ

## కవితకి కార్టూన్ :




నవ్వి పోదురుగాక నాకేటి సిగ్గు!
నా యిచ్ఛయే గాక నాకేటి వెఱపు?

— కృష్ణశాస్త్రి

---

షియన్ దగ్గిర కెళ్ళినట్లే సైకియాట్రీస్టుని కన్సల్టు చేస్తారని, అనుపమ లాంటి వాళ్ళు తెలిసి కూడా అనవసరంగా బాధపడి మరి కొంత డిప్రెసెస్ అవుతున్నారని ...

శర్మ అంటున్నాడు, చెయ్యినందించిన వాడివి చేయూత సరిగ్గా యివ్వాలి సుమా, ప్రశాంత్. ఆమె చాల సెన్సిటివ్ అని తెలుసును కనుక జాగ్రత్తగా చూసుకోవాలి. విష్‌యూ ఆల్ ద బెస్టు ... అన్నట్టు మా నర్సింగ్‌హోంకి వచ్చే అవసరం తొందరగా రావాలని విష్ చెయ్యమన్నావా లేక ...," అన్న మాటలు నవ్వుల్లో కలిసి పోయాయి.

అనుపమ తను రావులాగ, మూర్ఖంగా ప్రవర్తిస్తాడనెందు కనుకుంది? మూడున్నరేళ్ళ సాగత్యం తరువాత కూడా తనామెనెంత ప్రేమిస్తున్నాడో ఆమెకి తెలియదా? శర్మ వాళ్ళ నర్సింగ్ హోంలోకి, వాళ్ళు ఫేమిలీ ఫ్రెండ్స్ కాబట్టి తీసి కెళ్లాడు. కాని సైకియాట్రిస్టుగా శర్మ సలహా తీసికోవలని వస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఎందుకనుకుంటాడు? ఆమెదొక మెంటల్ కేసని తను మరిచిపోయాడు! పక్క వాటాలోని రావు యంత హంగామా చేస్తాడని తన కేం తెలుసు? తన ఎదురుగావే పెళ్ళి, ఏడాది తిరక్కుండా పిల్లాడు .... కోర్టు కెక్కడం .... అన్యాయంగా ....

అనుపమ బాధతో మూలుగుతూంటే ఆలోచనల నుండి తేరుకొని, "ఏమైంది అనూ?" గాభరాగా అడిగేడు ఆమె కొంచెం బాధతో చుట్టుకు పోయేసరికి పరిస్థితి అర్థమైంది. డెలివరీ నేచురల్‌గా అయితే ప్రమాదముందన్నారు గాని ... ఇంతగా ఎప్పుడూ నెర్వసవలేదు

о о о

"జూనియరేమంటున్నాడు?"

"నాన్నగారి కోసం ఎదురు చూసి చూసి పడుకున్నాడు".

"పడుకున్నాడన్నావు తేచి వుంటే", పడుకున్న వాడిని లేపి మరీ ఎత్తుకుని అనుపమ దగ్గరగా వచ్చి అన్నాడు, "ఇంతకీ వీడు వెయిట్ చేసేడా, వీడి అమ్మా?".

"ఇద్దరూ ..."

"అందుకే నేను ఆఘమేఘాల మీద వచ్చేను, డెలిపతీ ....".

"అవును, అందుకే ఆఘ మేఘాల మీద వచ్చేను, ఆరున్నరకి", అతన్నను కరిస్తూ అంది.

"అప్పుడే ఆరున్నరైందా? అయితే లేలే .... పోనీ పనిష్‌మెంట్‌గా ఒక కప్పు వేడి కాఫీ ..." అతని మాటలు పసివాడి ఏడుపులో కలిసిపోయాయి.

"ఆ టీ, కాఫీ లేవో మీరే చేసుకోండి. వాడిని ఊరుకోబెట్టుకొనే సరికి .... తీరి కూర్చొని లేపేశారు ...", బాబుని అందుకొంటూ అంది, "నేనొక విషయం చెప్పాలి".

"ఏమిటో?" అన్నాడు తల్లి ఒళ్ళోకెళ్ళగానే నోరు మూసిన బాబు బుగ్గగిల్లి ఏడిపిస్తూ.

"మళ్ళీ ఏడిపిస్తున్నారు ... ఈ సారి మీ మీద వదిలేస్తే ...."

"నువ్వేదో చెబ్దామనుకున్నావు", ఆమె మాటలు విననట్లు బాబు బుగ్గలతో ఆడుకుంటూ అన్నాడు.

"ఎయిత్ వండర్ ... పక్కింటి రావుగారు, భార్య కాంప్రొమైజు చేసికొని మళ్ళీ కలిసి వుండటానికి నిశ్చయించుకున్నారట. మధ్యాహ్నం ఆవిడనూ, పిల్లాడినీ తీసికొచ్చేడు. ఇంక మీరు వీడినందుకుంటే కాఫీ తెస్తాడు".

"థేంక్ గాడ్ ... కాఫీ చేసే డ్యూటీ తప్పింది", స్వగతం కావాలనే గట్టిగా అని, కొంచెమాగి మళ్ళీ అన్నాడు, "నేనూ ఒక విషయం చెప్పాలను కున్నాను ... మనం యిల్లు మార్చేస్తున్నాము".

"ఎందుకూ?"

"ఎందుకా_," మనస్సులో అనుకున్నాడు. "పక్కింటి రావుగార్ల మొదటి కాంప్రొమైజు నాతల ప్రాణం తోకకి తెచ్చింది. నిన్నూ, బాబునీ కాపాడు కుందుకి నేను పడ్డపాట్లు భగవంతుడికే ఎరుక. డాక్టర్ల సలహామీద పది హేను రోజులు నిన్ను కని పెట్టుకూర్చోడం, తరువాత రెండు రోజులు నువ్వు చావు బతుకుల మధ్య ఊగిసలాడుతూంటే శర్మదగ్గిర కూర్చుని నేను పడ్డ యమ యాతన... గేటు దగ్గిర రావు ఎదురు పడి చెప్పగానే, యివన్నీ జ్ఞాపకమొచ్చి నేనీ నిర్ణయం...," మాట్లాడకుండా ఆమె వేపు చూసాడు.

"అయితే రావుని మీరప్పుడే కలిసారన్న మాట...," అంది నవ్వుతూ.

"అవును," తలూపి వినిపించకుండా అన్నాడు, "ఈ అనుపమాదేవిగారు ట్యూబ్ లైటేనా అయితే బాగుండేది, భగవంతుడా, ఈమె నిలాంటి స్పార్క్‌లింగ్ లైటుగా ఎందుకు తయారు చేశావు? ఆవలిస్తే పేగులు లెక్క."

"ఏమంటున్నారు?"

"ఏం లేదు... ఈ యింటి దీపం...." అంటూ బాబుని ఒక చేత్తో ఎత్తుకొని రెండో చెయ్యి ఆమె చుట్టూ వేసాడు.

"ట్యూబ్ లైటు కాదని... నేను మందమతిని కాలేదని బాధ పడుతున్నారా?"

ఇద్దరూ నవ్వుతూంటే మధ్య నలిగిపోతున్న బాబు ఏడున్నొక్క రాగం మరొక సారందుకొన్నాడు.

✻

---

# జ్యోతి కొత్త చిరునామా

"జ్యోతి" కార్యాలయం ఇప్పుడు హైదరాబాద్‌లో పని చేయడం ప్రారంభించింది, జ్యోతితో అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలూ కింది చిరునామాతో జరుపవలసిందిగ కోరుతున్నాము,

జ్యోతి

సచిత్ర మాస పత్రిక

1-8-4/1/1, చిక్కడపల్లి

హైదరాబాద్—500020

ముఖ్య గమనిక : ఏజంట్లు డ్రాఫ్టులు, మనీయార్డర్లు ఈ కొత్త చిరునామాకే పంపాలి.

---